తాగునీటి సమస్య ఉంటే తెలియజేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో ఏ ప్రాంతంలోనైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయాలని మున్సిపల్ డిఇ డిఎస్ ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. గౌరి కోనేరు కాలనీలోని మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ఈరోజు పూర్తిగా నిండిందన్నారు. పాండవుల మెట్ట వద్ద ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ 12 అడుగులు, కొండయ్య పేటలోని ఓవర్ హెడ్ ట్యాంక్ 11 అడుగులు, బూస్టర్ వద్ద ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ 2.5 మీటర్లు నిండిందన్నారు. రేపటినుండి సామర్లకోట గోదారి కాల్వ ద్వారా సామర్లకోటలోని సాంబమూర్తి రిజర్వాయర్ లోకి నీటి సరఫరా జరుగుతుందన్నారు. 7731884919, 9866959961, 9666933390 నెంబర్లకు తెలియజేస్తే వెంటనే ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తామన్నారు.

అమాత్య వర్యా..అభివృద్ధి ఏదీ..?

- పేరుకే పరిమితమైన పాడా
- పూర్తిస్థాయిలో భర్తీ కాని పోస్టులు
- ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణ నిధులు నిల్
- ఏడాది పాలనపై రైతుల్లో అసంతృప్తి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఈ జిల్లాకు అనేక హామీలను ఇచ్చారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామంటూ వాగ్దానాలు చేశారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత బోడి మల్లయ్య చందాన అభివృద్ధిని అటకెక్కించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ తీరుపై ప్రజలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో అభివద్ధి అంతంత మాత్రంగానే కనిపిస్తోందనే విమర్శలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. 2019 ఎన్నికలలో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోవడంతో పవన్ కళ్యాణ్ గడిచిన ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీ చేసి భారీ విజయాన్ని అందుకున్నారు. సానుభూతి కలిసి రావడంతో ఇక్కడి ప్రజలు ఆయన్ను ఆదరించారు. రాష్ట్రంలో పిఠాపురం నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతానంటూ ఆయన ఎన్నికల ముందు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చారు. దీనిలో భాగంగానే పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా)ను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివద్ధి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పాడాను ఏర్పాటు చేసారు. దీని పరిధిలోకి పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాలతోపా టు పిఠాపురం మండలంలోని 24 గ్రామాలు, గొల్లప్రోలు మండలంలోని 10 గ్రామాలు, కొత్తపల్లి మండలంలోని 18 గ్రామాలు వెరసి 52 గ్రామాలు వస్తాయి. వాస్తవానికి గతేడాదే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపగా, నవంబరు 22న సాధారణ పరిపాలన శాఖ విధివిధానాలు ఖరారు చేస్తూ జిఓ జారీ చేసింది. పాడాలో పీడీతో సహా 19 పోస్టులను మంజూరు చేస్తూ మంత్రివర్గ సమావేశం తీర్మానించింది. కానీ ఇప్పటి వరకు పిడీ సహా ఒక ఎపిడిఒ, ఒక సీనియర్, ఒక జూనియర్, ఒక డిప్యూటీ తహసీల్దార్, పిడీ సిసి, విజన్ టీమ్‌గా ఐదుగురిని సచివాలయ సిబ్బందిని మొత్తంగా 11 మందిని మాత్రమే నియమించారు. ఈ ఏడాది మార్చి నుంచి పిఠాపురం మున్సిపల్ అతిథి గృహంలో కార్యకలాపాలు మొదలయ్యాయి. పూర్తిస్థాయిలో సిబ్బందిని ఇంకా నియమించలేదు. కొన్ని శాఖల వారీగా అభివృద్ధి ప్రణాళికలను ఇప్పటికే ప్రభుత్వంకు ఇక్కడి అధికారులు ప్రతిపాదనలు పంపారు. పాడా ప్రాజెక్టు డైరెక్టర్‌గా యువ ఐఎఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వం భావించినా గ్రూప్ 1 అధికారితో సరిపెట్టింది. అయితే జిఒల ఆర్‌డిఒగా పని చేసిన సీనియర్ డిప్యూటీ కలెక్టర్‌లను పీడీగా నియమించాలని పేర్కొన్నారు. ఐఎఎస్ అధికారి అయితేనే పాడా పరిధిలోకి తీసుకువచ్చిన సుమారు 30 శాఖలు, ప్రభుత్వ విభాగాలను పర్యవేక్షించడంతోపాటు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన, పేదరిక నిర్మూలనకు తదితర కార్యక్రమాలు చేపట్టడం వీలవుతుందని పవన్ కళ్యాణ్ భావించారని సమాచారం. దీని పరిధిలోకి ప్లానింగ్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖ, ప్రాథమిక, ఉన్నత విద్య, వైద్య, ఆరోగ్యశాఖ, వ్యవసాయ, ఉద్యానవన, సెరీకల్చర్, పశుసంవర్ధకశాఖ, అన్ని సంక్షేమ శాఖలు, మహిళా శిశు అభివృద్ధి సంక్షేమశాఖ శాఖలను తీసుకువచ్చారు. కానీ వాటిపై ఇంకా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ పాడా అధికారులకు కల్పించలేదు. దీని పరిధిలో వచ్చే అన్ని ప్రభుత్వశాఖల అధికారులపై పిడీకు పర్యవేక్షణ, సెలవులు మంజూరు, టిఏ, ఇతర బిల్లుల మంజూరు, వార్షిక రహస్య నివేదికలను ఎస్ఆర్‌లో నమోదు చేయడం, క్రమశిక్షణా చర్యలు, విచారణ తదితర అధికారాలను కట్టబెట్టారు. కానీ ఇవన్నీ ఇంకా అప్పగించలేదు. తాజాగా జరిగిన బదిలీల వ్యవహారంలో పాడా అధికారుల ప్రమేయం లేదని సమాచారం. సిబ్బంది జీతభత్యాలు, ఇతర మౌలిక వసతుల కల్పన, పాడా పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో అత్యవసర పనులు చేపట్టేందుకు రూ.50 కోట్లను తొలి విడతగా కేటాయించాలని జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక గతంలోనే సమర్పించినా నిధులు ఇంకా కేటాయించలేదని తెలుస్తోంది.

రైతుల కష్టాలు పట్టవా...?

ఏలేరు ప్రాజెక్టు సాగు నీటి ఆధారంగా జగ్గంపేట, పెద్దాపురం, తుని, ప్రత్తిపాడు, పిఠాపురం నియోజకవర్గాల్లోని దాదాపు 53 వేల ఎకరాల్లో పంటలు పండుతున్నాయి. ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లలో సాగునీటి ఎద్దడి కారణంగా అనేకమంది రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా శివారు భూములకు సాగునీరు అందని పరిస్థితుల్లో వరి పంట చేతికందే సమయంలో భారీగా పెట్టుబడులను నష్టపోతున్నామని పలువురు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏలేరు ఆధునికీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చినా ఏడాది కావస్తున్నా ఆ సమస్యకు పరిష్కారం దొరకలేదు. మరోవైపు గొల్లప్రోలు మండలంలో సుద్దగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎంఎల్‌ఎగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని గతేడాది సెప్టెంబర్ 9న ఏలేరు ప్రాజెక్టు పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలైన గొల్లప్రోలులో పర్యటించిన సందర్భంగా హామీ ఇచ్చారు. అంతకంటే ముందు కూడా ఎన్నికల సమయంలో ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని వాగ్దానం చేశారు. కానీ ఏడాది కాలం గడుస్తున్నా సరే పట్టించుకునే నాథులు లేరని రైతులు, ముంపు ప్రాంతానికి చెందిన బాధిత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏలేరు, సుద్దగడ్డ వాగు ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టాలని నియోజకవర్గానికి చెందిన రైతులు, ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేషబాబి, కెఎస్.శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, పలివెల వీరబాబు, టి.ఈశ్వరరావు, సిహెచ్.రమణి మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, 50 ఏళ్లు పూర్తయిన ఎస్‌సి, బిసిలందరికీ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంట్లో పెన్షన్ తీసుకుంటున్న భర్త లేదా భార్య చనిపోతే వెంటనే ఇంట్లో వారికి మంజూరు చేయడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన వారికి ఈ ప్రభుత్వం మంజూరు చేయడం లేదన్నారు. తల్లికి వందనం ఏడాదైనా అమలు చేయకపోవడం దారుణం అన్నారు. రైతు భరోసా, అన్నదాత సుఖీభవ తక్షణమే అమలు చేయాలన్నారు. ఉచిత బస్సు ఇప్పటికీ అమలు చేయలేదని, దీపం పథకంలో 3 సిలిండర్లు అమలు చేయలేదని, నిరుద్యోగ భృతి రూ.3 వేలు తక్షణమే అమలు చేయాలని, మహిళలకు నెలకు రూ.1500 ఇవ్వాలని, ఏప్రిల్ 1 నుండి ఇప్పటి వరకు రూ.300 కోట్లకు పైగా బకాయిలు ఉన్న ఉపాధి హామీ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల వేట నిషేధ పరిహారం 2024లో రూ.20 వేలు నేటికీ ఇవ్వలేదన్నారు. కరెంట్ బిల్లు, రేషన్ కార్డులో కలిసి ఉంటే వేట నిషేధ పరిహారం అమలు చేయలేదన్నారు. ఒఎన్‌జిసి ఇచ్చే నష్టపరిహారం మత్స్యకారులకు వెంటనే ఇవ్వాలన్నారు. యానాం, తాళ్లరేవు మండలాలకు ఇచ్చినట్టు నెలకు రూ.1500 తుని, పిఠాపురం, కాకినాడ అర్బన్, రూరల్ మండలాల్లో 50 గ్రామాలకు పరిహారం ఇవ్వాలన్నారు. ఏలేరు ముంపు సమస్య పరిష్కారానికి ప్రాజెక్టు ఆధునీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇసుక, మట్టి మాఫియా గొడవలపై చర్యలు తీసుకోవాలన్నారు. యానాం నుండి జొన్నాడ వరకు ఏటిగట్టు ఆధునీకరణ చేపట్టాలని, వెడల్పు చేయాలన్నారు. మైనింగ్ అక్రమాలు అరికట్టాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సబ్ ప్లాన్ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని, ఐటిడిఎ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజా పంపిణీ వ్యవస్థలో నగదు బదిలీ వద్దని, ఇంజరం వంతెన, అంద్రంగి వంతెన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని కోరారు.

వేసవి శిబిరాలను అందరూ ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

వేసవి సెలవుల్లో బాల బాలికలను సృజనాత్మకత వైపు నడిపించే వేసవి శిబిరాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆర్‌డిఒ కె.శ్రీరమణి, డిఎస్‌పి శ్రీహరి రాజు అన్నారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాల బాలికలకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పిసిసి గౌరవాధ్యక్షుడు బుద్ధా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆర్‌డిఒ శ్రీరమణి మాట్లాడుతూ సుమారు 200 మంది బాలలకు నెల రోజులపాటు ఆట, పాట మిళితం చేసి సామాజిక, శాస్త్రీయ, వైజ్ఞానిక దక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేసిన నిర్వాహకు లందరినీ ఆమె అభినందించారు. డిఎస్‌పి శ్రీహరి రాజు మాట్లాడుతూ బాలలు సామాజిక సంపదని, ఈ బాలలను మేధావులుగా తీర్చిదిద్దితే దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. వాలంటీర్లందర్నీ ఆయన అభినందించారు. ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు మాట్లాడారు. బాలల రంగం రాష్ట్ర కన్వీనర్ కోరెడ్ల రమాప్రభ, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, పెద్దిరెడ్డి నరేష్, దేవత రాజేష్ కుమార్, యుటిఎఫ్ పట్టణ కార్యదర్శి బేబీ రత్నం, అల్లాడ రమణ, పిసిసి కార్యదర్శి రొంగల అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

రైతులకు పిఎం కిసాన్ వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, భూసార పరీక్షలపై మంగళవారం పలువరు శాస్త్రవేత్తలు, అవగాహన కల్పించారు. మండలంలోని చేబ్రోలులో రైతు సేవా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల శాస్త్రవేత్తలు డాక్టర్ ఎల్‌కె.ప్రసాద్, బి.నాగేశ్వర్ రెడ్డి, ఆక్వా కల్చర్ డాక్టర్ రవీంద్ర రైతులకు అవగాహన కల్పించారు. పిఠాపురం వ్యవసాయ సంచాలకులు పి.స్వాతి, వ్యవసాయ అధికారులు సంజీవ్, కెవివి.సత్యనారాయణ, శైలజ పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి - కాజులూరు

భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 11న రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు తెలిపారు. పల్లిపాలెం, కోలంకలో రైతులతో ఆయన మాట్లాడారు. కౌలు రైతుల సమస్యలన్నిటిపై చేపట్టిన ఈ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. పెద్దిరెడ్డి రాజు, కౌలు రైతులు పాల్గొన్నారు.

ఉయ్యాల తాళ్ల ఉత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారి ఉయ్యాల తాళ్ల ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి పర్యవేక్షణలో జరిగిన ఈ ఉత్సవంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించే ప్రతి అంశాన్ని వంశపారంపర్యంగా సేవలందిస్తున్న కుటుంబాల వారు నిర్వహించటం విశేషం. తాడి చెట్లకు మొకుతాళ్ళు కట్టి పాత పెద్దాపురానికి చెందిన యువకులు మోసుకుంటూ ఆలయం వరకు తీసుకువచ్చారు. ఉత్సవంగా సాగే ఈ కార్యక్రమంలో గరగ నృత్యాలు, డప్పుల దరువులు మధ్య యువకులు ఈ తాడి చెట్లను ఉత్సాహంగా మూసుకుంటూ వచ్చారు. ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. నందిక లోవరాజు, తెప్పల అబ్బులు, బచ్చుల ఏసుబాబు, వర్ధనపు అర్జున, బొండాడ వీరబాబు లు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఉపాధి వేతనాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఉపాధి హామీ పథకంలో ఏప్రిల్, మే నెలలో చేసిన కూలీల వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్ మంగళవారం డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలలుగా కూలీలు వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కూలి బకాయిలు ఇప్పించాలని కోరారు. పని ప్రదేశంలో సౌకర్యాలు లేక, రెండు మస్తర్ల విధానం వల్ల, మస్తరు కోసం పని ప్రదేశం నుండి చాలా దూరం వెళ్లడం వల్ల కూలీలు ఇబ్బందులు పడుతున్నారని దీన్ని మార్పు చేయాలని కోరారు.

క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి సత్యనారాయణ, భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ సహాయంతో నిర్వహించిన ఈ క్యాంటీన్‌ను జనసేన నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాధవు వీరబాబు, సత్తి సోమరాజు, కురుమళ్ల నాగేశ్వరావు, గంధం శ్రీను, గోన శివ, అడబాల వీరబాబు, శ్రీమన్నారాయణ, ముత్యాల వెంకట రాజు, ఎం.శివరామకృష్ణ పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

బస్ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్, రైల్వే స్టేషన్‌లో సిఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించామన్నారు. గంజాయి, మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలు వంటి అక్రమ రవాణాను అడ్డుకోవడం, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టి, ప్రయాణికుల భద్రతను పెంచేందుకు నిర్వహించామన్నారు. తనిఖీలో పట్టణ ఎస్ఐ వి.మణికుమార్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో దళిత నేతల ఘర్షణ

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మంగళవారం రెండు గ్రూపుల దళిత నాయకులు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇద్దరు దళిత నాయకులు వాళ్ళ అనుచరులతో బాహాబాహీకి పిల్లి శివ కుమార్, బుంగ సతీష్ కుమార్ వర్గీయులు కలెక్టరేట్లో ఒకరినీ ఒకరు తోసుకున్నారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర చెత్త ఎక్కువగా పేరుకుపోయిందని దాన్ని శుభ్రం చేయడం లేదంటూ అక్కడ ఉన్న వారు మరొకరి మీద చాలా పెద్ద కేకలు వేశారు. వివాదం రేగడంతో అక్కడే ఉన్న పోలీసులు కలుగజేసుకొని వారిని కలెక్టరేట్ నుండి బయటకి పంపించేశారు.

పది గంటల పని విధానంపై నిరసనలు

రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన పది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని, నిర్బంధపు ఓవర్ డ్యూటీ చేయించడానికి మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యాన మంగళవారం పలుచోట్ల ఆందోళనలు చేశారు.

కాకినాడలో ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కంచెపు సత్తిరాజు, ఎపి మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు మాట్లాడారు. సిఎం చంద్రబాబు ఆలోచన మేరకు సంపద సృష్టి పెట్టుబడిదారులు చేస్తున్నప్పుడు, కార్మికుల పని గంటలు పెంచాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, పలు ప్రజా సంఘాల నాయకులు చంద్రమళ్ల పద్మ, మలకా వెంకటరమణ, పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, శ్రీనివాస్, అనపర్తి ఏడుకొండలు, ఏచూరి శంకర్, ఎ.శ్రీను, రవి, తలుపులమ్మ, కర్రి నాగేశ్వరరావు, టి.రాణి పాల్గొన్నారు.

కాకినాడ రూరల్‌లో..

కాకినాడ రూరల్ సిఐటియు ఆధ్వర్యంలో సర్పవరం తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రూరల్ మండల కన్వీనర్ టి.రాజా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వి.వీరమణి, ఎస్.అన్నపూర్ణ, కనకమహాలక్ష్మి, రత్నం, వెంకటలక్ష్మి, కృప, ప్రసన్న, కిరణ్మయి, చక్రపాణి, సరస్వతి, చంద్ర, రత్నం, కామేష్, పి.రాజు, శివ, ఎం.రాజు పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహశీల్దారు చిన్నారావుకు వినతిపత్రం అందించారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.నాగేశ్వరరావు, కెవివి.సత్యనారాయణ, సిపిఎం నాయకులు జి.అప్పారెడ్డి, జివిఎస్.రెడ్డి, ఎ.వాసు, రామలక్ష్మి, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు

పిఠాపురం తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయకులు కె.చిన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వీరబాబు, సూర్యచక్రం, గోపాలకృష్ణ, నళిని, సత్యవతి, కుమారి, భవాని, సుజాత పాల్గొన్నారు.

కోటనందూరు తహశీల్దారు కార్యాలయం వద్ద సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె.పద్మ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అప్పారావు, సత్యవతి, దేవుడమ్మ, అప్పలనరస, రమణమ్మ, నూకరత్నం, రాజలక్ష్మి, మేరీ, కృష్ణమ్మ, భారతి, కుసుమ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశిస్తూ సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యదర్శి అల్లాడి లక్ష్మీ, పద్మ, ఆశా వర్కర్స్ నాయకురాలు మంగ మాట్లాడారు. నాయకులు తులసి, గనిలక్ష్మి, లక్ష్మీకాంతం, కె.సావిత్రి, పొసపల్లి రమణ, లోవరాజు, అనంతలక్ష్మి, పాల్గొన్నారు.

కిర్లంపూడి తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు టి.జీవా, ఆర్.ఈశ్వరరావు, సిహెచ్.రత్నం, ఎం.శుభరత్నం, షేక్ హసీనా, ఎస్.ఎలిజిబెత్‌రాణి, కె.కుమారి, పి.సావిత్రి, జి.రత్నం పాల్గొన్నారు.

కిర్లంపూడిలో..

ప్రత్తిపాడులో..

యు.కొత్తపల్లిలో..

35వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 35వ రోజుకు చేరుకుంది. పెద్దాపురం మున్సిపల్ సెంటర్లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, మంచినీటి సరఫరా విభాగాల కార్మికులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. కార్మిక సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు మాట్లాడుతూ 35 రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాసిన భద్రరావు, వాకాడ భాస్కరరావు, ఆకుల రామకృష్ణ, అయ్యప్ప స్వామి, కె.వెంకటరమణ, ఒ.సోనియా, ఎన్.సూర్యప్రకాష్, పి.ప్రశాంత్, మహాపాతిన అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట సామర్లకోట మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సమ్మె శిబిరంలో నాయకులు మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. యూనియన్ అధ్యక్షులు కొండవీటి రామరాజు, ఉపాధ్యక్షుడు కృష్ణ, మేడిపోయిన రమణ, రత్నరాజు, రమేష్, కురుకూరి మురళీకృష్ణ, చిక్కాల నాగార్జున, ఉండవల్లి రామరాజు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, స్వామి, చంద్రుడు రాజేష్, వారా సన్నీ బాబు, రమణమూర్తి పాల్గొన్నారు.

సామర్లకోటలో ఆందోళన చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులు

సాక్షి కార్యాలయంపై దాడికి నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం

సాక్షి కార్యాలయంపై టిడిపి నేతల దాడికి నిరసనగా మంగళవారం పెద్దాపురం నియోజకవర్గ పాత్రికేయులు నిరసన చేపట్టారు. సీనియర్ పాత్రికేయుడు అడపా వెంకటరావు, ఐజెయు సభ్యుడు రాకుర్తి రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక డిఎస్‌పి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. డిఎస్‌పి శ్రీహరి రాజుకు వినతిపత్రం అందజేశారు. పత్రికా కార్యాలయంలో దాడులను వారు తప్పు పట్టారు. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సుధాకర్, ఆలీ, అడపా శ్రీనివాస్, విజయ్, ఎమ్మాడ వీరభద్ర, బిక్కిన వెంకట్, చవ్వాకుల ఈశ్వరరావు, ఉప్పలపాటి చంద్రదాస్, జి.సుబ్రహ్మణ్యం, పి.అశోక్, సిద్ధూ, నెల్సన్ రాయి, ఎన్.అశోక్, లోవరాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

చోరీ కేసుల్లో ఇద్దరు అరెస్ట్

10 లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరు రూరల్, సమిశ్రగూడెం, తాళ్లపూడి స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు రూరల్ సిఐ కె.విజయ్‌బాబు తెలిపారు. వీరి నుంచి రెండు కేసులకు సంబంధించి రూ.10లక్షల విలువైన 125 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నెల్లూరు జిల్లా బిట్రగుంటకి చెందిన మారుబోయిన మాల్యాద్రి, పశ్చిమగోదావరి జిల్లా రాయలం గ్రామానికి చెందిన తోటకూర రామకృష్ణంరాజులను అరెస్ట్ చేశామన్నారు. దేవరపల్లి వైపు నుంచి కొవ్వూరు వైపు కారులో వేగంగా వస్తుండడంతో అనుమానంతో విచారించగా నేరాలు బయట పడ్డాయన్నారు. నిందితుల నుంచి చోరీ సొత్తు రికవరీ చేశామన్నారు. కారులో వచ్చిన నరసాపురానికి చెందిన మరో నిందితుడు సద్దుల కుమార్‌రాజా పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితులను మంగళవారం రిమాండ్‌కు తరలించామన్నారు. రూరల్ ఎస్ఐ కె.శ్రీహరితోపాటు, క్రైమ్ ఎస్ఐ పి.రవీంద్రబాబు ఇతర సిబ్బంది కేసు చేధించడంలో కీలక పాత్ర పోషించారని సిఐ తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కాజులూరు

కుటుంబ తగాదాల నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఒక వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం గొల్లపాలెంలో సుందరపల్లి శేషారావు (39) జీడి మామిడి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకుని పోలీసులు కుటుంబ సభ్యులు సహకారంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. శేషారావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్ఐ మోహన్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రైలు ఢీకొని గుర్తు తెలీని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే ఎస్ఐ పి.వాసు అందించిన వివరాల ప్రకారం మంగళవారం రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. మతుడు తెలుపు రంగు చొక్కా, నీలం రంగు లుంగీ ధరించి ఉన్నాడు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించగా అతని ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్ఐ వాసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలోని సాయిబాబా గుడి వెనుక పేకాట ఆడుతున్న శిబిరం పై పోలీసులు దాడులు నిర్వహించారు ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 1720 నగదు స్వాధీన చేసుకున్నారు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్ ఐ ఎన్ రామకష్ణ తెలిపారు

తప్పిపోయిన బాలుడు సురక్షితం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

తప్పిపోయిన మూడేళ్ల బాలుని గంట వ్యవధిలో కనుగొని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. పట్టణంలోని బిసి కాలనీకి చెందిన పప్పిరెడ్డి పాపారావు, కావ్యల కొడుకు రిత్విక్ శ్రీహాన్‌తో మార్కెట్ సెంటర్‌లోని పాపారావు సోదరునిఇంటికి వెళ్లారు. శ్రీహాన్ ఉదయం 11 గంటలకు కనిపించకుండా పోయాడు. వెంటనే పాపారావు దంపతులు గొల్లప్రోలు పోలీసులను ఆశ్రయించారు. ఎస్ఐ ఎన్.రామకృష్ణ వెంటనే పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసి బాలుని ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. జాతీయ రహదారిలోని అపర్ణ హోటల్ వద్ద బాలుని గుర్తించారు. తప్పిపోయిన ఒక గంట వ్యవధిలోనే బాలుని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుని తల్లిదండ్రులు ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

పిల్లలు సహా వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పిల్లలతో సహా వివాహిత అదృశ్యంపై ధవళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జకినీకి దుర్గాదేవి, ప్రభుకుమార్ భార్యాభర్తలు. వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆమె తన ఇద్దరు పిల్లలతో కలిసి ధవళేశ్వరం ఎర్రకొండ ప్రాంతంలో నివాసం ఉంటున్న తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. మే 3న విశాఖలో తన భర్త వద్దకు వెళ్తున్నానని చెప్పి బయలు దేరింది. కాని ఆమె విశాఖలో ఆమె భర్త వద్దకు చేరలేదు. అప్పటి నుంచి దుర్గాదేవి, ఆమె ఇద్దరు పిల్లలు వెంకట సాయి, పూర్ణ అదృశ్యమయ్యారు. బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో దుర్గాదేవి తల్లి విజయలక్ష్మి మంగళవారం ధవళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు తెలిసిన వారులు 9440796586, 9491999336 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

సారా బట్టీపై దాడి

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని కరగపాడు గ్రామంలో సారా బట్టీపై దాడి చేసి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.మనోహర్ మంగళవారం తెలిపారు. ఈ దాడుల్లో ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని, వెయ్యి లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. మండలంలో చట్ట వ్యతిరేక పనులు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాణ్యమైన విద్య శ్రీ స్వామి వివేకానంద లక్ష్యం

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలను స్థాపించినట్టు విద్యా సంస్థల కరస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ తెలిపారు. విద్యార్థుల బంగారు భవితకు పునాదిలా ఈ విద్యా సంస్థలను స్థాపించి 17 ఏళ్లుగా ప్రతి ఏడాదీ విద్యార్థులతో కలిసి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్టు తెలిపారు. దేశానికి గర్వకారణంగా నిలిచే మనిషంటే మరీ ఇష్టం అన్న అబ్రహాం లింకన్ మాటల స్ఫూర్తితో దేశానికి గర్వకారణంగా నిలిచే మనుషులను తయారు చేయడమే లక్ష్యంగా సంస్థను స్థాపించామని, ఆ లక్ష్య సాధనకు నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు.

జగ్గంపేట పరిసర ప్రాంతాలలో సుమారు 40 గ్రామాల విద్యార్థినీ విద్యార్థులకు గత 17 ఏళ్లుగా కాన్వెంట్ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు.

మండల కేంద్రంలో సొంత భవనం కలిగిన ఏకైక విద్యా సంస్థ తమది అన్నారు. అపార్ట్‌మెంట్‌లను తలపించే ఇరుకు గదులలో కాక, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందిస్తున్నట్టు తెలిపారు. అన్ని రకాల కాలుష్యాలకు దూరంగా, ప్రశాంత వాతావరణంలో విశాలమైన ఆట స్థలం కలిగి ఉందన్నారు. శ్రీ స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లల కలలను సాకారం చేసే విద్యార్థులను తయారు చేస్తోందన్నారు. అంకితభావంతో పని చేసే మేనేజ్‌మెంట్, అధ్యాపక బృందంతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఆడపిల్లల భద్రత దృష్ట్యా ఈ ఏడాది నుంచి మహిళా జూనియర్ కళాశాలను ప్రారంభించామని రఘురామ్ తెలిపారు. అన్ని వసతులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో, సొంత భవనంలో, అనుభవం, అంకితభావం కలిగిన లెక్చరర్లతో విద్యాబోధన చేస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థులు తయారు చేసిన కృత్యాలతో కరస్పాండెంట్ సిబ్బంది

జగ్గంపేటలోని శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థ

ఒమ్మి రఘురామ్
కరస్పాండెంట్

స్కూల్ ప్రత్యేకతలు

- అనుభవం, అంకితభావం కల్గిన ఉపాధ్యాయులచే విద్యాబోధన
- 1వ తరగతి నుండి కంప్యూటర్ శిక్షణ
- ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, శిక్షలు లేని శిక్షణకు ప్రయత్నం
- చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక సెక్షన్లు.
- మెరిట్ విద్యార్థులకై ప్రత్యేకంగా రూపొందించిన ప్రణాళిక
- ప్రతి నెలా స్టడీ ట్రిప్స్, పేరెంట్స్ మీటింగ్
- మారుతున్న విద్యావిధానానికి అనుగుణంగా టీచర్లకు శిక్షణ
- రోజూ 'స్పెషల్ ఆఫ్ ది డే' ద్వారా జాతీయ నాయకులు, వివిధ రంగాల్లో ప్రతిభావంతుల జీవిత విశేషాల వివరాలు
- విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీస్తూ నాయకత్వ లక్షణాలు అలవర్చడం
- స్కూల్ ముగిసిన తరువాత ఈవినింగ్ స్టడీ అవర్స్
- కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ
- విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలు
- కాన్వెంట్ ఫీజులతో కార్పొరేట్ విద్యా సౌకర్యాలు ఇంగ్లీష్‌లో స్పెల్ బిలో ప్రత్యేక తర్ఫీదు పోటీలు
- డిజిటల్ క్లాస్ రూమ్స్‌లో విద్యాబోధన
- 6వ తరగతి నుండి ఐఐటి ఓరియంటెడ్ తరగతులు
- వ్యక్తిత్వ వికాసానికి ప్రత్యేక శిక్షణ
- స్కిల్ డెవలప్మెంటు ప్రత్యేక శిక్షణ భారత రాజ్యాంగం పట్ల కనీస అవగాహన కల్పన

చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

ప్రత్తిపాడులో పట్టపగలు భారీ చోరీ..

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో పట్టపగలు భారీ చోరీ చోటు చేసుకుంది. గ్రామంలోని కొత్తపేట వీధి శివారు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న నివాసంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఘటనకు సంబంధించి పోలీసులు వివరాలు ఇలా ఉన్నాయి. కంటిపూడి శివానంద భాస్కర్ రావుకు చెందిన రెండంతస్తుల బిల్డింగులో యజమానులు లేని సమయంలో దుడంగులు చోరీకి పాల్పడ్డారు. సిఐ బి.సూర్య అప్పారావు, ఎస్ఐ లక్ష్మీకాంతం సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఆ కుటుంబ యజమాని వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. చోరీ జరిగిన ఇంటిని మంగళవారం సాయంత్రం పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు పరిశీలించారు.

పురుగు మందు తాగిన యువకుడు మృతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పురుగుల మందు తాగిన ఒక యువకుడు మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం..మండలంలోని గొల్లవిల్లి పంచాయితీ వాడపర్రుకు చెందిన కమిడి సురేష్(25) ఈనెల 7న పురుగుల మందు తాగాడు. కుటుంబీకులు అతనిని అమలాపురంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గోదావరిలో పడి యువకుని మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కోటిపల్లి వద్ద గోదావరిలో నపడి యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని తోటపేట గ్రామానికి చెందిన అల్లం రాజేష్ సోమవారం తెల్లవారుజామున కోటిపల్లి సోమేశ్వర స్వామి ఆలయానికి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లాడు. మంగళవారం మధ్యాహ్నం వరకు అతను తిరిగి రాకపోవడంతో బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం సాయంత్రం అతని మృతదేహం కోటిపల్లి సుందరపల్లి గోదావరి మధ్యలో లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కె.గంగవరం ఎస్ఐ జానీభాష తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సముద్రంలో ఇద్దరు యువకుల గల్లంతు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్.యానం బీచ్‌లో స్నానం చేసేందుకు సముద్రంలో దిగి ఇరువురు యువకులు గల్లంతయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..మంగళవారం సాయంత్రం అంబాజీపేట మండలం మాచవరంకు చెందిన యాళ్ళ హరికిషోర్(19), అయినవిల్లి మండలం నేదునూరుకి చెందిన ఇసుకపట్ల జస్వంత్(19) నేదునూరుకు చెందిన మరో ముగ్గురు యువకులు ఎస్.యానం బీచ్‌కు వచ్చి స్నానం చేసేందుకు సముద్రంలోకి దిగారు. వీరిలో యాళ్ల హరికిషోర్, ఇసుకపట్ల జస్వంత్ సముద్రంలో గల్లంతయ్యారు. గల్లంతైన యువకుల కోసం ఎస్ఐ సిహెచ్.రాజేష్, పోలీసు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా హరికిషోర్ మృతదేహం లభ్యం కాగా, జస్వంత్ కోసం గాలింపు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జిజిహెచ్‌లో స్వచ్ఛంద రక్తదానం

ప్రజాశక్తి-కాకినాడ

ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రంగరాయ వైద్య విద్యార్థులు స్వచ్ఛంద రక్తదానం చేశారు. జిజిహెచ్ సర్జికల్ సెమినార్ హాలులో జరిగిన కార్యక్రమంలో సుమారు 58 మంది వైద్య విద్యార్థులు రక్తదానం చేశారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి వైద్య విద్యార్థులతో వివక్ష లేకుండా రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ రమేష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, బ్లడ్ సెంటర్ ముఖ్య అధికారి డాక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన చేసుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రపంచ నేత్ర దాన దినోత్సవం సందర్భంగా మంగళవారం కాకినాడ ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డులో ఉన్న సత్య భాస్కర జీవన సంధ్య వద్దుల ఆశ్రమం ఆవరణలో నేత్రదాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అక్కడ ఉన్న వారికి నేత్రదాన ఆవశ్యకతను గురించి బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బాదం బాలకష్ణ వివరించారు. బాదం మాట్లాడుతూ కొన్ని వేల మంది కార్నియాలు సేకరించామని అందువల్ల ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాదం ఐ బ్యాంకు వైస్ చైర్మన్ కొల్లేపల్లి మురళీకృష్ణ, ఎం.నానాజీ, జి.రవికుమార్, కే.నాని, టి.వీరేంద్ర పాల్గొన్నారు.

బాలయ్య సామాజిక సేవ యువతకు స్ఫూర్తి

ప్రజాశక్తి-తాళ్లరేవు

ప్రముఖ నటుడు, ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ముమ్మిడివరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ అన్నారు. మండలంలోని నీలపల్లి చెక్ట్ పోస్ట్ వద్ద భారతి రాజు ఆధ్వర్యంలో మంగళవారం బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శివన్నారాయణ మాట్లాడారు. తొలుత కేక్ కట్ చేసి బాలయ్య అభిమానులకు అందజేశారు. అనంతరం భారతి రాజు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఉంగరాల వెంకటేశ్వరరావు, చిట్టూరి మహేష్, మేడిశెట్టి గోవిందు, చంద్రాల బాబి చౌదరి, సిహెచ్.మూర్తి, కుంపట్ల రాంబాబు, బెజవాడ రామకృష్ణ, కాకి లోవరాజు, మసకపల్లి వెంకటేశ్వరరావు, ఎస్.అన్నవరం పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - యంత్రాంగం

జగ్గంపేట బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి వెంకట్రావు కోరారు. ఐసిడిఎస్ జగ్గంపేట ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కిశోరి బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల వద్ద నెల రోజుల పాటు 12 అంశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం మండలంలోని రామవరం వద్ద నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి సిడిపిఒ ఎం.పూర్ణిమ అధ్యక్షత వహించారు. ఎంపిటిసి దొడ్డ శ్రీను, అడబాల వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మొగలి గంగాధర్, దాట్ల సుబ్బరాజు, నీలం నాగులు, సూపర్‌వైజర్ సునీత, పాల్గొన్నారు.

పెద్దాపురం బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మర్లావ సర్పంచ్ తోట రామకృష్ణ అన్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద సిడిపిఒ జి.ఉష అధ్యక్షతన నిర్వహించిన ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, ఎం.ఉమాదేవి, దేవి, గణపతి, ఎఎన్.వెంకటలక్ష్మి, ఎస్‌కె.ఫాతిమా బిబి, ఎన్.గౌరీదేవి, సిహెచ్.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు బాల్యవివాహాలు చేసిన, ప్రోత్సహించిన కఠిన శిక్షలు తప్పవని చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సిఎస్‌డబ్ల్యు పిల్లి త్రిమూర్తులు అన్నారు. ఐసిడిఎస్ కిసోరి వికాసం ముగింపు సందర్భంగా కోరంగి ఫార్మసీ కళాశాలలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సువర్ణ జ్యోతి, ఎఒ మాల, దున్నా శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి - జగ్గంపేట

పదిలో ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ అవార్డు అందుకున్న డి.హెప్సిబాను వివకానంద విద్యా సంస్థల కరస్పాండెంట్ ఒమ్మి రఘరామ్, మణికర్ణిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గున్నాబత్తుల పూజ అనూష మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొగలంక శ్రీనివాస్, కొంద్రోతూ మణికంఠ, రమేష్ విద్యార్థిని తల్లితండ్రులు పాల్గొన్నారు. అవార్డులు పొందిన నీలాద్రిరావుపేట శ్రీసహస్ర విద్యానికేతన్‌కు చెందిన బి.నవ్య శ్రీహారిక, బి.అర్చనను జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.మణికంఠ కుమార్, పాలచర్ల నాగేంద్ర చౌదరి, శ్రీ సహస్ర విద్యానికేతన్ హెచ్‌ఎం సత్యనారాయణ, టీచర్స్ గంగాధర్ పాల్గొన్నారు.

బాలుని వైద్యానికి రూ.50 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కరప

చినమామిడాడకు చెందిన ఒక బాలుడి లుకేమియా వ్యాధితో బాధ పడుతుండగా ఆయనకు చేయూత స్వచ్ఛంద సంస్థ తరపున ఆర్థిక సాయం అందించారు. ముప్పవరపు ముత్యాలు కుమారుడు బన్నీ లుకేమియాతో బాధపడుతున్న చేయూత సంస్థ దృష్టికి తీసుకుని వెళ్లగా తక్షణమే సంస్థ సభ్యులు స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేల చెక్కును అందించారు. మొండి రవికుమార్, అలీం, చింతా నారాయణ మూర్తి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ముదునూరి సాయం

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరంలో పలువురు బాధిత కుటుంబాలకు వైసిపి నర్సాపురం పార్లమెంటరీ పరిశీలికుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు ఆర్థిక సాయం అందించారు. మంగళవారం ముదునూరి స్థానిక కొత్తపేట వీధిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొల్లు నాగ సత్తిబాబును పరామర్శించి రూ.వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. దళిత పేటలో నరాల వ్యాధితో బాధ పడుతున్న పోత ప్రగడ రాకేష్‌ను పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండపల్లి అప్పారావు, డి.సతీష్, బి.మల్లేశ్వరరావు, టి.కృష్ణ. ఇ.రాఘవ, పి.లక్ష్మణ్ మాజీ ఉప సర్పంచ్ కె.సత్యనారాయణ, జి.జయ గంగరాజు పాల్గొన్నారు

డిఎస్‌సి అభ్యర్థుల ఉచిత శిక్షణ ముగింపు

ప్రజాశక్తి-కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న జెడి శ్రీనివాస్

మెగా డిఎస్‌సి ఉచిత శిక్షణలో భాగంగా సోషల్ వెల్ఫేర్ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ మంగళవారం ముగిసింది. శ్యామ్ ఇన్స్టిట్యూట్‌లో సోషల్ వెల్ఫేర్ శాఖ ద్వారా 2, 3 విడతలుగా మొత్తం 449 మంది అభ్యర్థులను కేటాయించారు. మొత్తం 260 మంది ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు శామ్ ఇనిస్టిట్యూట్లో శిక్షణ పొందారు. మంగళవారం శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెడి శ్రీనివాస్ పాల్గొని అభ్యర్థుల విజయానికి అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యున్నతమైన సౌకర్యాలతో మంచి ప్రణాళికతో శిక్షణను ఇవ్వడం శ్యామ్ ఇన్‌స్టిట్యూట్‌కే సాధ్యమైందని ఆయన అభినందించారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ శ్యామ్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ శాఖ ద్వారా ప్రస్తుతం 260 మంది అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నామని, అందులో అందరూ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన అభ్యర్థులు మాట్లాడుతూ శ్యామ్ ఇనిస్టిట్యూట్ అద్భుతమైన రీతిలో శిక్షణను చాలా ప్రణాళికబద్ధంగా మంచి స్టేట్ ఫ్యాకల్టీలతో ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి -కరప

కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ అన్నారు. మంగళవారం సిరిపురంలో పంట కాలువల పూడికతీత పనులను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ కాలంలో పూడికతీత పనులు చేపట్టలేదని విమర్శించారు. వేళంగి గ్రామంలోని తొలుత కొప్పిశెట్టివారి పేటలో అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిషోర్ వికాస్ శిబిరాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గత టిడిపి ప్రభుత్వంలో 10 ఏళ్ల క్రితం పొజిషన్ చూపించి ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని, తమకు ఇంటి పట్టాలి ఇచ్చి ఇంటి నిర్మాణం చేసుకునేందుకు రుణ సౌకర్యం కల్పించాలని పలువురు మహిళలు కోరారు. దీనిపై ఎంఎల్‌శ్రీ స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నున్న గణేష్ నాయుడు, నున్న సురేంద్ర, నున్న మాధవ్, భోగిరెడ్డి కొండబాబు, బండారు మురళి, ముద్రగడ రమేష్, భోగిరెడ్డి గంగాధర్, యళ్ల పండు, గోన అంజి, నక్క బ్రహ్మాజీ, యండమూరి సర్పంచ్ మారెళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

KAKINADA MUNICIPAL CORPORATION
'e' PROCUREMENT NOTIFICATION

Roc No. 4283/2025/E2, **Dated: 10-06-2025**

Tenders invited through ap e procurement platform for 01 works, Tenders invited through offline tender for 02 works with an estimated amount value of **Rs. 10,33,825/-** from the eligible contractors in the following manner.

One Works for an amount of Rs. 3,33,825/-

Last date and time for downloading bid documents : Dt.16-06-2025 upto 10-00 AM
Last date and time for submission of bids : Dt. 16-06-2025 upto 10-30 AM

OFFLINE TENDER NOTIFICATION

Two Works for an amount of Rs. 7,00,000/-

Last date Tender Schedule payment in Municipal Corporation Treasury : 17-06-2025 upto 4-30 PM
Last date and time for Tender Schedule issue : 17-06-2025 upto 5-00 PM
Last date and time for Tender Schedule receiving : 18-06-2025 upto 4-00 PM

Tender Inviting Authority:
Commissioner, Municipal Corporation, Kakinada
Mail: kkd_mplcorp@yahoo.com
Call Centre Phone: 0884-2357722

Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Sd/- **BHAWNA,** *I.A.S.,*
Commissioner, Municipal Corporation, Kakinada

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P. No. 16/2020
O.S. No. 53/2009

Between:
M/s. సిటీ చిట్స్ & ఫైనాన్స్, కాకినాడ, Rep. by its Mg. Partner, మార్ని వెంకయ్య చౌదరి ...DHr
AND
యల్లాప్రగడ సుధాకర్, వగైరా ...JDrs

To:
యల్లాప్రగడ సుధాకర్, S/o. వెంకటానందం, పవన్ ఎంటర్‌ప్రైజెస్, HP గ్యాస్ కంపెనీ, సంగీతరావు పేట, సామర్లకోట. ...JDr-1

పై నెంబరు డిక్రీ అమలులో CPC Or 21, R 22 నోటీసుపై 1వ JDr అయిన మీ హాజరు నిమిత్తం వాయిదా **ది. 24-6-2025.** కాబట్టి మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా **తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయి తెలుపుకోవలెను.

వాయిదా : 24-6-2025

ఓరుగంటి సుధాకర్
కాకినాడ అడ్వకేట్, కాకినాడ
ది.02-6-25 సెల్:9441143021

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. No. 409/1985
E.P. No. 187/2018

Between:
మేడిశెట్టి బాబూరావు ...DHr
AND
1. మట్ట మంగయమ్మ (died)
2. మట్ట వెంకటరమణ (died)
3. మట్ట భాస్కరరావు (died)
4. మట్ట ప్రకాశరావు (died)
5. మట్ట కృష్ణ S/o. సూరన్న
6. బోన మంగాదేవి W/o. గణేష్
7. మట్ట సత్యవతి, W/o. భాస్కరరావు
8. మట్ట శ్రీనివాసరావు, S/o. భాస్కరరావు
9. మట్ట వీర వెంకట సత్యవేణి, W/o. భాస్కరరావు
10. మట్ట సాయికుమార్ యాదవ్, S/o. భాస్కరరావు
11. మట్ట సత్యవతి, W/o. ప్రకాశరావు
12. బెనబోయిన మకరజ్యోతి, W/o. వెంకట రమణ
13. మండిగండి హేమలత, W/o. లక్ష్మణుడు
14. మట్ట సంతోషి రూపాదేవి, D/o. ప్రకాశరావు

డో.నెం.44-12-5, పరదేశమ్మపేట, కాళే వారి వీధి, జగన్నాధపురం, కాకినాడ.

పై నెంబరు అమలులో CPC Or 21, R 34 నోటీసుపై మీ హాజరు నిమిత్తం వాయిదా ది. 27-6-2025. కాబట్టి మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల వాయిదా తేదీ అనగా **27-6-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరయి తెలుపుకోవలెను.

వాయిదా : 27-6-2025

ఓరుగంటి సుధాకర్
కాకినాడ అడ్వకేట్, కాకినాడ
ది.02-6-25 సెల్:9441143021

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, ఇరగవరం మండలం, ఓగిడి గ్రామానికి చెందిన ముప్పిడి నాగరాజు తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో తన అన్నయ్య ఇంటి వద్ద నివాసం ఉంటూ పాస్‌పోర్ట్ నెం - **N7196039** తీసుకుని పెరవలి జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినది దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
ముప్పిడి నాగరాజు
S/o. ముప్పిడి ఆనందం
డో.నెం.-1-76, ఓగిడి గ్రామం
ఇరగవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా
ఫోన్ నెం: 7997814038

బహిరంగ ప్రకటన

నా క్లయింటు శ్రీమతి మూరా దేవమణి, W/o. నూకరాజు, ఇందిరాగాంధీ కాలనీ, ప్రత్తిపాడు గ్రామం, కాకినాడ జిల్లా మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇచ్చిన బహిరంగ ప్రకటన.

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామం నందు సర్వే నెం. 345, బ్లాకు నెం. 8 నందు పాత డోర్ నెం. 8-82, క్రొత్త డోర్ నెం. 8-110 గల డాబా ఇల్లు, చర్చి, షాపు కలదు. నా క్లయింటు తల్లిగారైన పులగపూరి జయమణి, W/o. లేటు గంగరాజు గారు వ్రాయించిన వీలునామా ప్రకారం నా క్లయింటు సోదరీమణులు, సోదరులతో పాటు పై ఆస్తి యందు సమ వాటా నా క్లయింటుకు దకలు పడి సదరు ఆస్తి కుటుంబ సభ్యుల సమిష్టి హక్కు భుక్తములందున్నది.

కొందరు తప్పుడు పత్రములు సృష్టించి నా క్లయింటు ఆస్తిని అమ్ముటకు ప్రయత్నించుచున్నారు. నా క్లయింటు ప్రమేయము లేకుండా ఎవరైనను పై ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరిపినను అవి చెల్లుబాటు కావు. అట్టి లావాదేవీలతో నా క్లయింటుకు ఎట్టి సంబంధము లేదని, చట్టపరంగా చెల్లనేరవని తెలియచేయడమైనది.

అర్తమూరి మోజెస్
రిటైర్డ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి మరియు అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9492743097

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 435/2023 in
O.S. No. 115/2019

Between:
ఆంధ్రాబ్యాంకు ప్రస్తుతం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, (రాయవరం బ్రాంచ్), రి॥ బై అసిస్టెంట్ జనరల్ మేనేజర్ **-పిటీషనర్/వాది**
AND
వక్కలంక వీర వెంకట సత్య సంతోష్ చిట్టి రామారావు మరియు వగైరా **-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు**

To:
1వ రెస్పాండెంటు/ 1వ ప్రతివాది: వక్కలంక వీర వెంకట సత్య సంతోష్ చిట్టి రామారావు, తండ్రి: శేషగిరిరావు, వయస్సు 28 సం॥లు, డోర్ నెం. 5-77, సత్తెమ్మ వీధి, పందలపాక, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.

2వ రెస్పాండెంటు/ 2వ ప్రతివాది: వక్కలంక శేషగిరిరావు, తండ్రి: వక్కలంక వీర వెంకట సత్య సంతోష్ చిట్టి రామారావు, వయస్సు 67 సం॥లు, డోర్ నెం. 5-77, సత్తెమ్మ వీధి, పందలపాక, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు పిటిషన్ గ్రంధంలో రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన పిటిషన్ **ది. 25-06-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడుతుందని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి పిటిషనర్ తరపు అడ్వకేట్
ది.03-06-2025 అనపర్తి, సెల్:9912946959